## వహ్వా.. కొండంచు జిహ్వా!

ఇది రుచులు గ్రహించే నాలుక కాదు! సాహసాన్ని రుచి చూపించే జిహ్వా!! నార్వేలోని వెస్ట్‌ల్యాండ్ కౌంటీ పర్వతాల్లో కొన్నేండ్ల కిందట ఈ రాతిని గుర్తించారు. దీనికి ట్రోల్ టంగ్ అని నామకరణం చేశారు. సముద్రమట్టానికి 1100 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ రాతి పైకి చేరుకోవడం సాహస యాత్రికులకు సరదా. ఒకప్పుడు ఈ రాతి నాల్కను ఏడాదికి వెయ్యి మందిలోపే సందర్శించేవారు. ఇప్పుడు ఏటా లక్షమందికి పైగా ఇక్కడికి చేరుకుంటున్నారు. సరదాగా సెల్ఫీలు దిగుతున్నారు. కొండంచునున్న రాతి జిహ్వాపైకి చేరి.. ప్రకృతి అందాలు వీక్షిస్తూ వహ్వా అంటున్నారు!

